
R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily

# పోరు తెలంగాణ

డిజిటల్ తెలుగు దినపత్రిక

కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 88 శుక్రవారం 28 - 02 - 2025 ఎడిటర్ : కొండా ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04




## పోలింగ్ ముగిసింది..

## గెలిచేదెవరు

- మొత్తం మూడు స్థానాలకు పోలింగ్
- కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం అందరిదృష్టి
- మొత్తం 56 మంది అభ్యర్థులు ఇక్కడి నుంచి పోటీ
- కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీతో పాటు మరో ఇండిపెండెంట్ అభ్యర్థి మధ్య తీవ్రపోటీ
- బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్
- మార్చి3న ఓట్ల లెక్కింపు
- ఫలితాలు వెల్లడించడానికి రెండు నుంచి మూడు రోజుల సమయం పట్టే అవకాశం
- ఎమ్మెల్సీ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులు హెూరాహెూరీ ప్రచారం
- కేంద్రంలో అధికారంలో ఉండటం తమకు కలిసొస్తుందని బీజేపీ
- రాష్ట్రంలో అధికారంలో ఉండటం తమకు కలిసొస్తుందని కాంగ్రెస్
- బీఎస్పీ మద్దతుతో పోటీలో ఉన్న ప్రసన్న హరికృష్ణ సైతం పట్టభద్రులు తనను గెలిపిస్తారనే విశ్వాసం వ్యక్తం

తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ ముగిసింది. మార్చి3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను లెక్కిస్తారు. బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ నిర్వహించడంతో ఫలితాలు వెల్లడించడానికి రెండు నుంచి మూడు రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులు హెూరాహెూరీ ప్రచారం నిర్వహించారు. మొత్తం మూడు స్థానాలకు పోలింగ్ జరిగినప్పటికీ.. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం అందరిదృష్టి ఆకర్షిస్తోంది. మొత్తం 56 మంది అభ్యర్థులు ఇక్కడి నుంచి పోటీలో ఉన్నప్పటికీ కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీతో పాటు మరో ఇండిపెండెంట్ అభ్యర్థి మధ్య తీవ్రపోటీ జరిగింది.



## తెలంగాణ పరుగు ఆగదు!

- రాష్ట్రం క్రేజ్ పెట్టుబడులతో తెలిసొచ్చింది
- అనుమానించిన వాళ్లే అభినందిస్తున్నారు
- రాష్ట్రాభివృద్ధిని ప్రపంచమే ఒప్పుకుంది
- హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్ ప్రారంభంలో సీఎం
- గోల్ఫ్ కోర్స్-విల్లా భూముల వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకుందాం
- సీఎంను కలిసిన 'ఎమ్మార్' వ్యవస్థాపకుడు
- గత అధికారుల కమిటీకి అదనంగా న్యాయ నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలన్న సీఎం
- వైఎస్ హయాంలో ఎమ్మార్ భూకేటాయింపులు
- ప్రస్తుత విలువ రూ.40 వేల కోట్ల పైనే

తెలంగాణ సత్తా ఏంటో, దానికున్న క్రేజ్ ఏంటో గత రెండు దఫాల దావోస్ సమావేశాల్లో కుదిరిన ఒప్పందాలతో, తాజాగా ముగిసిన బయోఏషియా సదస్సుతో ప్రపంచానికంతటికీ తెలిసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ రైజింగ్.. తెలంగాణ రైజింగ్ అని తాను అన్నప్పుడు మొదట్లో సాధ్యమేనా? అని కొందరు సందేహాలు వ్యక్తం చేశారని చెప్పారు. ఇప్పుడు రాష్ట్రానికి వస్తున్న భారీ పెట్టుబడులు, ఏర్పాటవుతున్న భారీ పరిశ్రమలు, జరుగుతున్న పరిణామాలతో అందరూ తమ సత్తాను అంగీకరిస్తున్నారని తెలిపారు. తమ ప్రభుత్వాన్ని

## బిఆర్ఎస్ నిర్లక్షంతోనే ఎస్ఎల్‌బిసి ప్రమాదం



- అధికారంలో ఉన్నన్నాళ్లు ప్రాజెక్టును పట్టించుకోలేదు
- టన్నెల్‌లో నీటి తొలగింపు పనులు చేపట్టలేదు
- డీవాటరింగ్‌కు కనీసం కరెంట్ కూడా ఇవ్వలేదు
- అప్పుడే ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే గ్రావిటీ ద్వారా 30టిఎంసిల నీళ్లు దక్కేవి
- రెండుమూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి
- మూడు నెలల్లో సొరంగం పనులు పునఃప్రారంభం : మంత్రి ఉత్తమ్

ఎస్ఎల్‌బిసి ప్ర మాదానికి కారణం బిఆర్ఎస్ నిర్లక్షమేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. డీ వాటరింగ్‌కు కరెంట్ ఇవ్వలేదని ఆరోపించారు.

## ఉగాది నుంచి 'పీ4'!

- పేదరికం లేని రాష్ట్రమే లక్ష్యంగా కార్యక్రమం
- అర్హులైన పేదలను గుర్తిస్తున్న ప్రభుత్వం
- ఆర్థికంగా మెరుగ్గా ఉన్న కుటుంబాలతో సాయం
- ఎల్లుండి నాటికి 10 జిల్లాల్లో సర్వే పూర్తి
- 8 నుంచి 18 వరకూ మరో 16 జిల్లాల్లో సర్వే
- 4 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు
- పైలట్‌గా 5,869 కుటుంబాలకు లబ్ధి: చంద్రబాబు
- ఆగస్టుకు 5 లక్షల కుటుంబాలు పథకం పరిధిలోకి



పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రతిపాదించిన పీ4 కార్యక్రమాన్ని ఉగాది నుంచి ప్రారంభిస్తున్నట్టు కూటమి ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో ఇప్పటికే అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలకు అదనంగా ఈ నూతన విధానాన్ని అమలు చేయనుంది. దీనికి సంబంధించి 'పీ4, కుటుంబ సాధికారత– ప్రయోజనాల నిర్వహణ వ్యవస్థ'పై సీఎం చంద్రబాబు గురువారం ఉండవల్లి నివాసంలో శాఖాపరమైన సమావేశం నిర్వహించారు. పేదరికంలో మగ్గుతున్న కుటుంబాలకు ఆర్థికంగా మెరుగ్గా ఉన్న కుటుంబాలు ఆర్థిక చేయూతనివ్వడమే ఈ విధానం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. రాష్ట్రంలోని నాలుగు గ్రామాల్లో పీ4 విధానాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలుచేసేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని, దీనిద్వారా 5,869 కుటుంబాలకు లబ్ధి కలుగుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. అర్హత కలిగిన కుటుంబాలను గ్రామ, వార్డు సచివాలయాల్లోని డేటా, కుటుంబ సర్వే, గ్రామసభల ద్వారా ధ్రువీకరిస్తామని వివరించారు. 2 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాల మెట్ట భూమి ఉన్న భూ యజమానులను, ప్రభుత్వ ఉద్యోగులను, ఆదాయ పన్ను చెల్లిస్తున్నవారిని, 4 చక్రాల వాహనాలు ఉన్నవారు, 200 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్నవారు, మున్సిపల్ ఏరియాలో సొంత ఆస్తి ఉన్నవారు, ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న కుటుంబాలను ఈ కార్యక్రమం నుంచి మినహాయించారు. 40లక్షల కుటుంబాలు పీ4 విధానంలో లబ్ధిపొందేందుకు అర్హులని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ధారించింది

## మోదీ డైరెక్షన్‌లో రేవంత్ అడుగులు




- రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ దోస్తీ
- కల్వకుంట్ల కుటుంబమే సీఎం టార్గెట్
- సంబంధంలేని కేసులు అంటగట్టే కుట్ర
- అహంకారానికి రేవంత్ కేరాఫ్ అడ్రస్
- కాంగ్రెస్ హయాంలో కూలిన 4 ప్రాజెక్టులు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫైర్

ప్రధాని మోదీ డైరెక్షన్‌లోనే సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు.

## అసౌకర్యం కలిగితే క్షమించండి

- ఐక్యతా మహాయజ్ఞం.. మహా కుంభమేళా
- మేనేజ్‌మెంట్, ప్లానింగ్ నిపుణులకు ఇదో అధ్యయనాంశం
- ప్రపంచంలో దీనికి సమానమైన ఉదాహరణ మరోటి లేదు: మోదీ



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 45రోజుల పాటు సాగిన మహా కుంభమేళా ఘనంగా ముగిసింది. ఈ నేపథ్యంలో కుంభమేళాను 'ఐక్యతా మహాయజ్ఞం'గా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. శతాబ్దాల అణచివేతకు ముగింపు, కొత్త శకం ఆవిర్భావానికి ఇది గుర్తు అని పేర్కొన్నారు. ఏర్పాట్ల విషయంలో భక్తులు అసౌకర్యానికి గురైతే క్షమించాలని కోరారు. కుంభమేళా గురించి ప్రధాని గురువారం తన బ్లాగులో రాశారు. 'మహా కుంభమేళా ముగిసింది. ఐక్యత మహా యజ్ఞం పూర్తయింది.

## నకిలీ ఓటర్లతో ఢిల్లీ, మహారాష్ట్ర ఎన్నికల్లో గెలుపు

- బీజేపీపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపణ



## మత విద్వేషాలను రెచ్చగొట్టే వారి ఉచ్చులో పడొద్దు : మంద కృష్ణ మాదిగ




మత విద్వేషాలు వైషమ్యాలు రెచ్చ గొట్టే వాళ్ళ ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని భారత పౌరులుగా సమైక్యతకు పాటుపడుతున్న ముస్లిం లను కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుని వదిలేస్తున్నాయని మంద కృష్ణ మాదిగ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ జరిగిన బీఎంఆర్పీఎఫ్ ఆవిర్భావ సభలో మంద కృష్ణమాదిగ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముస్లింలకు రాజకీయ భాగస్వామ్యం కల్పించాలన్నారు. దేశంలో మైనార్టీల జీవితాల్లో వెలుగులు నిండాలి అంటే పేదరికం పోవాలని మైనార్టీలు దయనీయస్థితిలో ఉండటానికి కారకులు ఎవరో గుర్తించి వాస్తవాలు గ్రహించడం ద్వారా భవిష్యత్ లో చైతన్యం చాటాలని మంద కృష్ణమాదిగ మైనార్టీలకు పిలుపునిచ్చారు.